మన పాపములు రక్తము క్రింద ఉన్నాయి(ఎఫెసీ 1:7). మనము ఒకప్పుడు సందేహించు వారిగా ఉండినాము, ఇప్పుడు మనము విశ్వాసులము. ఒకప్పుడు మనము ఏమై యుండి నామో దాని నుండి మార్చబడి, క్రైస్తవులుగా మారినాము. సమస్తమునకు చాలిన రక్తము, యేసుక్రీస్తు యొక్క రక్తమును బట్టి సాతానా, నేను నీ మీద నేరారోపణ చేయుచున్నాను.

తన పాపములను ఒప్పుకొనినవాడు పాప క్షమాపణనొందును. మనము మన పాపములను ఒప్పుకొనినాము. మరియు మనము పాప క్షమాపణ పొందాము (1యోహాను 1:9) మన పాపములు "మరపు" అను సముద్రములో పడవేయబడినవి. మనపైన ఇక పాపమును గురించిన నేరారోపణ ఉండదు .మనము దానిని ఒప్పుకొనినాము. మనము కార్యములను సరిదిద్దాము.దేవునికి మరియు మనకు మధ్య ఉన్న అగాధము తీసివేయబడినది. దేవుడు పాపమును "మరపు" అను సముద్రములో పడవేశాడు.(మీకా 7:19) ఆయన మనలను ఎన్నడూ పాపులముగా జ్ఞాపకముంచుకొనడు. మనము ఇక పాపులము కాము.


Reference:

1) The Invisible Union of Jesus Christ (65-1125) par 56:64, 151-156;212 230, 262-277.
2) The Rapture (65-1204) par 161-163.
3) There is only One Way Provided By God for anything (63 -,0731) par 253 -254.



Spiritual Bulding Stone No. 73 (New 2014 )
from the Revealed Word of this Hour, compiled by :
Pastor Gerd Rodewald, Friendenstr.
69, D-75328 Schomberg, Germany.



For More Free Copies, Please Contact
T. VIJAYA PRASAD , PASTOR
ASSEMBLY OF BIBLE BELIEVING CHRISTIANS
D.NO ; 4-17\2 , JERUSALEM, DUM DUM
GARDENS : NUZVID, ELURU (Dist)
Cell : 99591 40695




## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి సంఖ్య. 73

# ఎన్నడు చేయలేదు!

## (NEVER DONE)

రోమా 5:1, కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము.

ఒక స్త్రీ తన మొదటి భర్త మరణించితే గాని, ఆమె మరలా వివాహం చేసికొనకూడదు అని ప్రవక్తయైన పౌలు రోమా 7:1-6 లో చెప్పుచున్నాడు. ఆత్మ సంబంధమైన దానికి సాదృశ్యముగా నేను ఇప్పుడు -ప్రకృతి సంబంధమైన దాని గురించి మాట్లాడుచున్నాను.

సంఘము ఎప్పుడైతే సిద్ధాంతమును, సంఘుశాఖను దేవుని వాక్యముతో కలుపుటకు ప్రయత్నించినప్పుడు అది కూడా అలాగే యుండును. ఆమె సంఘుశాఖను వివాహమాడి అదే సమయమందు క్రీస్తు యొక్క వధువుగా ఉండజాలదు. ఆమె ఎవరో ఒకరి విషయములో మరణించవలసియున్నది. ఇచ్చట ధర్మశాస్త్రము ఆలాగున చెప్పుచున్నది. దేవుని వాక్యమందు అచ్చట అనేక చట్టములు ఉన్నాయి. అది ఆయన యొక్క ధర్మశాస్త్రము. పౌలు ఇచ్చట అదే విషయమును' చెప్పుచున్నాడు. ఆమె లోకపు సిద్ధాంతమును కలిగిన సంఘమును వివాహమాడి క్రీస్తు యొక్క వధువుగా ఉండజాలదు. ఎందుకనగా ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నాయి.

"మంచిది. మేము దీనిని నమ్ముచున్నాము, కాని మేము దానిని నమ్మము" అని చెప్పవచ్చు. నీవు క్రీస్తుకు వివాహము చేయబడినట్లయితే, క్రీస్తు దేవుని వాక్యమైయున్నాడు. పరి యోహాను 1లో" ఆది యందు వాక్యముండెను. మరియు వాక్యము దేవుని యొద్ద ఉండెను మరియు వాక్యము దేవుడై యుండెను, మరియు అదే వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను అని (యోహాను 1:1, 14) చెప్పబడెను. క్రీస్తు సజీవ వాక్యమైయున్నాడు. ఆయన ఎల్లప్పుడు వాక్యముగా ఉన్నాడు. ఆయన ఇప్పటికీ వాక్యముగా ఉన్నాడు. ఆయన ఎల్లప్పుడు వాక్యముగా ఉండును. " ఆయన దేవుని గుణలక్షణముల యొక్క"ప్రత్యక్షతగా" మాత్రమే ఉన్నాడు ఎందుకనగా ఆయన దేవుని కుమారుడు.

ఏ కుమారుడైనా తన తండ్రి యొక్క గుణలక్షణముల యొక్క వ్యక్తీకరణగా ఉన్నాడు. నీ తండ్రి యవ్వనస్తుడిగా ఉన్నప్పుడు, ఆయన దేహములో, జన్యువులలో నీవు ఉన్నావు. నీవు ఆయనలో ఉండినావు. కానీ ఆయన నీతో సహవాసం చేయలేడు ఎందుకనగా ఆయన నిన్ను ఎరుగడు. కానీ నీ తల్లి గర్భము ద్వారా నీవు భూమి మీదకు వచ్చినప్పుడు మరియు నీ తండ్రి స్వరూపము లో నీవు ఉన్నప్పుడు, అప్పుడు ఆయన నీతో సహవాసము చేయగలిగినాడు.

ఒక చంద్రుడు, నక్షత్రాలు లేక పరమాణువులు అచ్చట లేనప్పుడే, మీరు దేవుని కుమారులుగా మరియు కుమార్తెలుగా ఉన్నారు. మీరు దేవుని కుమారులు మరియు కుమార్తెలు (గలతీ 4:6-7). ఎందుకనగా మీరు ఆది యందు దేవునిలో ఉండిన గుణ లక్షణములు, యొక్క భౌతిక ప్రత్యక్షత మాత్రమే. ఎందుకనగా.

అచ్చట..ఒకే ఒక్క నిత్యజీవ రూపము ఉన్నది. ముందుగా నీవు ఆ రూపమైయున్నావు. నీవు దాని గురించి ఏమి ఎరుగవు.నీవు ఈ భూలోకపు తండ్రిలో ఉన్నప్పుడు దాని గురించి ఏమియు తెలియదు కాని నీవు ఆయన స్వరూపమందు ప్రత్యక్ష పరచబడినావు. మీరు దేవుని స్వరూపమందు చేయబడినారు మరియు దేవునితో సహవాసము చేయు నిమిత్తము, ఆయన మహిమార్థమై మీరు ప్రత్యక్షపరచబడినారు.(1 కొరింథీ 15:47-49; రోమా 8:28-29)

కావున నీ భౌతిక జన్మకు ముందు నీ జన్యువు, నీ తండ్రిలో ఉన్నంత నిశ్చయముగా జగత్తు పునాదికి ముందు నీ ఆత్మ సంబంధమైన జన్యువు దేవునిలో ఉండియుండ వలసియున్నది. ఎందుకనగా నీవు ఆయన తలంపులైన, గుణలక్షణముల యొక్క ప్రత్యక్షతగా ఉన్నావు. మరో మార్గములేదు. అది నిజము.జగత్తు పునాదికి ముందుగానే దేవుని జీవము మనలో ఉన్నట్లుగా మనము గమనించుచున్నాము.

ఇప్పుడు మీరు సంఘ శాఖా సిద్ధాంతమును వాక్యముతో కలుపలేరు. ఎందుకనగా అది ఒక దాని కొకటి వ్యతిరేకముగా ఉన్నాయి.

అదే సాతాను తన మేధస్సుతో కూడిన భావనతో హవ్వ పట్ల జరిగించుటకు ఖచ్చితముగా ప్రయత్నించాడు. దేవుడు దానిని చెప్పాడని సాతాను అంగీకరించాడు, కానీ "నీవు నిశ్చయముగా మరణించవు" అని అతను చెప్పాడు చూడండి. వారు దానిని నమ్మరు.

ఈరోజు సిద్ధాంతము అదే చేసినది. సంఘశాఖ ప్రజలను దేవుని వాక్యము నుండివేరు చేసినది. ఆయన వచ్చినప్పుడు యేసు "మీరు మీ పారంపర్యాచారముల ద్వారా దేవుని ఆజ్ఞలు ప్రజలపైన ఏ ప్రభావము చూపకుండా చేయుచున్నారు" అని చెప్పలేదా?
(మార్కు 7:6-9). ఈ తరమునకు ఇవ్వబడిన దేవుని వాక్యమును అభిషేకించు పరిశుద్ధాత్మతో మన సహవాసమును, మన సిద్ధాంతమును బట్టి కోల్పోయినాము.వారు దానిని చూసే అవకాశము కూడా లేకుండా మనము సంఘశాఖ ద్వారా ఆలాగున ప్రజలను వేరు చేశాము.

ఇప్పుడు గమనించండి." ఆమె మొదటి భర్త తప్పనిసరిగా మరణించవలెను" విడనాడుట కాదు. అతను తప్పని సరిగా మరణించవలెను' అని ఇచ్చట పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా చెప్పుచున్నది..

ఇప్పుడు మీరు అచ్చట "వివాహము మరియు పరిత్యాగము" లో ఏమి జరిగినదో మీరు చూడండి. ఏడు ముద్రలు విప్పబడెను. దాని యొక్క అసలైన సత్యమును అవి వెలికి తీసెను.
వాక్యమైయున్న క్రీస్తు అనగా రెండవ ఆదామునకు వివాహము చేయ బడవలెనన్న నీవు నీ మొదటి సంఘశాఖ భర్త నుండి మరణము ద్వారా తప్పని సరిగా 'వేరుపరచబడవలెను'. ఎందుకనగా వారిలో ఎవరు వాక్యమును అంగీకరించరు. ఆ వ్యక్తి ఎచ్చట ఉన్నాడో నాకు చూపించండి.
"ఓ" నేనా అని మీరు అనవచ్చును. మరియొక వ్యక్తి నా సిద్ధాంతము కూడా అని అనవచ్చును. వారిరువురి సిద్ధాంతములను కలపండి. మీరు ఇరువురు తప్పిదములో ఉన్నారని మీరు కనుగొనగలరు. మీరు త్వరలోనే సంఘశాఖగా మారతారు. ప్రకటన 17:1-6 ను చదవండి.మీరు దాని విషయములో మరణించవలెను.



ఇప్పుడు నేను ఈ స్థానిక సమాజముతో మాట్లాడుట లేదు. నేను ఈ దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరితో మాట్లాడుచున్నాను. నీవు నీ మొదటి భర్త విషయములో మరణించవలెను. నీవు క్రీస్తుతో ఏకమయి, ఇంకను సంఘశాఖతో వివాహ బంధమును కలిగియున్నట్లతే, నీవు ఒక వ్యభిచారిణి. నీవు లవొదకయ.

ఒక సంఘముగా, దేశవ్యాప్తంగా యున్న మనము వాక్యమైయున్న యేసుక్రీస్తును వెంబడించుచున్నాము. వధువులో ఉండుటకు, నీవు క్రీస్తుయైయున్న దేవుని వాక్యమునకు నీవు తిరిగి వివాహము చేయబడవలెను.ఒకప్పుడు నీవు ఏలిన, నీ మొదటి భర్తయే ప్రకృతి సంబంధ మైన నీ స్వభావము..ప్రకృతి సంబంధముగా, నీవు లోకమును ప్రేమించుచున్నావు ఎందుకనగా నీవు లోక సంబంధివి మరియు లోకములో భాగముగా ఉన్నావు (1యోహాను. 2:15-17)అది నిజము. స్వాభావికముగా నీవు ఏ లోకము యొక్క భాగముగా ఉన్నవో ఆ లోకమును ప్రేమించుటయే నీ కోరిక. నీవు ప్రకృతిలో భాగముగా ఉన్నవు. నీవు దానిని నమ్ముచున్నావా? అది నీ యొక్క సహజ స్వభావము.

ఇప్పుడు ఆత్మ సంబంధమైన మరణము ద్వారా నీవు ఆ ఐక్యత నుండి వేరు పరచబడినావు. జుట్టు కత్తిరించు కోవలెను అనునది మీ సహజ కోరిక, పొట్టి బట్టలు ధరించుట, ముఖమునకు రంగులు పూయుట నీ సహజ కోరికలు, మేధావిగా ఉండవలెను.తెలివి తేటలు కలిగి యుండవలెను. ఇతరుల కంటే ఎక్కువ తెలిసుండాలి అనునవి నీ సహజ కోరికలు. హవ్వ అదియె ఆశించినది.ఆమె అత్యధికముగా కోరుకున్నదే అది.

ఆ కారణమును బట్టియే నీవు అతనితో కలిసి జీవించియుండలేవు. మంచిది, నేను అతనికి పరిత్యాగ పత్రిక ఇస్తాను. ఇచ్చటనే సందర్భము వచ్చువరకు వ్రేలాడ దీసి యుంచుతాను " అని నీవు చెప్పజాలవు. లేదు, అయ్యా పరిత్యాగ పత్రికకు అవకాశము లేదు.. అతను మరణించవలెను. ఈ లోకపు స్వభావము మరణించవలెను. అతని యొక్క ప్రతి రేణువు మరణించవలెను. నీవు మరలా మరొక స్వభావముతో ఐక్యపడవలెను.(2 పేతురు 1:3-11)

నీ మొదటి జన్మ యొక్క స్వభావపు పేరు జీవ గ్రంథములో వ్రాయబడినది. మీ క్రియలన్నింటి గురించి కూడా అందులో వ్రాయబడినది. ఆ స్వభావముతో నీవు చేసినవన్నియూ "జీవ గ్రంథము" అనబడే గ్రంథములో నమోదు చేయబడుచున్నవి (ప్రకటన 20:11-15)

నీవు దానియేలు గ్రంథములో చూచినప్పుడు దానియేలు అత్యంత పురాతనమైన వ్యక్తిని చూచినప్పుడు, ఆయన తలవెంట్రుకలు గొఱ్ఱెబొచ్చువలె తెల్లగా ఉండెను. వేవేల కొలది ఆయనకు పరిచారకులుండిరి. వారే వధువు. అప్పుడు గ్రంథములు తెరువబడెను. (దానియేలు 7:9-10) మరియు మరొక గ్రంథము తెరువబడెను. అదియే జీవ గ్రంథము( ప్రకటన 20:12) అచ్చట, వధువు సంఘము, పరిశుద్ధులు ఇదివరకే ఉన్నారు. వేరొక గ్రంథము తెరువబడెను అదియే "జీవగ్రంథము'.

మంచిది, నీవు నీ మొదటి ఐక్యత నుండి ఆత్మ సంబంధమైన మరణము ద్వారా వేరుపరచబడినావు. ఇప్పుడు నీవు తిరిగి జన్మించినావు... (1 పేతురు 1:22-25) లేక నూతన ఆత్మ సంబంధమైన ఐక్యత కొరకు మరలా వివాహముచేయబడినావు. ఈ లోకపు కార్యములకు మరియు నీ సహజ

స్వభావమునకు వివాహము చేయబడలేదు గాని నిత్య జీవమునకు వివాహము చేయబడినావు.ఆదియందు నీలో ఉండిన జీవకణము నిన్ను కనుగొనినది.

ఇప్పుడు నీ పాత గ్రంధము తీసివేయబడినది. నీ ప్రాచీన ఐక్యత ద్వారా నీ పాత గ్రంథములో ఉన్న నీ పేరు ఇప్పుడు బదిలీ చేయబడినది.

" నా పాత గ్రంధమును దేవుడు ఆయన యొక్క "మరపు" అను సముద్రములో పడవేశాడని నాకు చెప్పుటయే మీ ఉద్ధేశ్యమా" అని ఇప్పుడు నీవు అడుగుతావు. ( మీకా 7:19) నీవు దేవుని ముందు పరిపూర్ణుడుగా నిలబడతావు (కొలస్సీ 3:2-3;ఎఫెసీ 5:27)

ఇప్పుడు నీ పేరు నూతనగ్రంథములో ఉన్నది జీవగ్రంథము కాదు. కాని గొఱ్ఱెపిల్ల విమోచించిన గొఱ్ఱెపిల్ల జీవగ్రంధము (ప్రకటన 13:8).స్వాభావిక ఐక్యత యొక్క పాత గ్రంధము కాదు. కానీ నీ నూతనగ్రంథము - వధువు, హల్లెలూయ, నీ నూతన జీవము' గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో ఉన్నది. అదియే నీ వివాహ ధృవీకరణ పత్రము. హల్లెలూయ. అచ్చటనే ఆదినుండి ఉండిన నీ నిజమైన, నిత్యమైన జీవకణం స్వాధీనపరచుకొనును. నీవు ఇప్పుడు "క్షమించబడుట మాత్రమే కాదు గాని నీవు నీతిమంతునిగా తీర్చిదిద్దబడినావు.మహిమ ! "నీతిమంతునిగా తీర్చబడుట" రోమా 5:1లో విశ్వాస మూలమున మనము నీతి మంతులుగా తీర్చబడినాము" అని చెప్పబడుచున్నది..

ఆ పదము యొక్క అర్థమును చూడండి. క్షమించబడుట" అనునది ఆ పదము యొక్క అర్థము కాదు. ఆ పదము యొక్క అర్థము నీతిమంతులుగా తీర్చబడుట ."నీవు క్షమించబడినావు" అను అర్థము కాదు.

ఉదాహరణకు,నేను మద్యము సేవించి కొన్ని చెడు కార్యములు, ప్రతిది చేశానని నీవు విన్నావు. (అప్పుడు నీవు నా దగ్గరికి వచ్చి నాతో ఇలాగు చెప్పవచ్చు నేను వాటిని చేశాను అని
నీవు కనుగొనినావు. అప్పుడు నీవు వచ్చి నేను నిన్ను క్షమించుచున్నాను" అని చెప్పినప్పుడు నన్ను క్షమించుటయా? నేను అసలు వాటిని చేయలేదు.

ఇప్పుడు నేను దానిని చేసినట్లయితే నేను అపరాధిని, కానీ నీవు నన్ను క్షమించగలవు, నేను అపరాధిగా యుండను కానీ నేను నీతిమంతునిగా తీర్చబడను. ఎందుకనగా నేను వాస్తవముగా దానిని చేశాను.

కాని 'నీతిమంతునిగా తీర్చబడుట" అను పదమునకు అర్థము "నీవు ఎన్నడు దానిని చేయలేదు" (1 కొరింథీ 6:9-11) ఆమేన్. అది ఏ మాత్రమును పరిగణింపబడదు. అది ఎలా జరిగినది? నీ పాతగ్రంథము దేవుని " మరపు" అను సముద్రములో పడవేయబడినది. నీ మొదటి వివాహమునకు విడాకులు ఇవ్వబడగా అది మృతమైనది .అది దేవుని జ్ఞాపకాలలో కూడా లేదు. ఆమేన్ నీవు నీతిమంతునిగా తీర్చబడినావు. కావున మీరు నీతిమంతులుగా తీర్చబడినారు.నీ పైన నేరము మోపబడినది. కానీ నీవు ఎన్నడూ చేయనే చేయలేదు. పాత ఐక్యత దేవుని" మరపు" అను సముద్రములో పడవేయబడినది. నీవు ప్రారంభములో దానితో వివాహము చేయబడలేదు. ఆయన, పెండ్లి కుమారునిగా స్వయముగా నీ కొరకు, నీ స్థానమును తీసుకొని, నీ స్థానములో నిలువబడి, నీ అవమానమును భరించినాడు.



ఎందుకనగా జగత్తు పునాది వేయబడక ముందే ఆయన వధువులో యుండుటకు నీవు ముందుగానే నిర్ణయించబడినావు. పరిశుద్ధ గ్రంధము ఆలాగు చెప్పుచున్నది. మీరు ముందుగానే నిర్ణయించబడిన సంతానమై యున్నారు. (ఎఫెసీ 1:3-5).దీనిని చేయుటకు నీవు ఎలా వచ్చావు? వ్యభిచారిణి అయిన నీ తల్లి అయిన హవ్వను బట్టి నీ మొదటి వివాహము ద్వారా నీవు మోసగింపబడినావు. అది నీ సొంత తప్పిదము కాదు. నీ భౌతిక జన్మను బట్టి వ్యభిచారము చేసిన హవ్వ వెంబడి నీవు వచ్చావు. ఆ కారణము చేతనే నీవు వ్యభిచారిణిగా జన్మించినావు. నీవు ప్రారంభములోనే పాపివి. ( రోమా 3:23-26) అది నిజము నీవు మోసగించబడినావు ( రోమా 3;9-17) లేదు. అది నీ తప్పిదము కాదు.

నీవు ఎన్నడు దానిని చేయలేదు.ఎందుకనగా ప్రపంచ పునాదికి ముందే ఆ చిన్న జీవకణము నీలో ఉన్నది.ఆ జీవ కణము నీవే. దేవుడు నీ పేరును గొఱ్ఱెపిల్ల జీవగ్రంధములో ఉంచినాడు.
పెండ్లికుమారుడైన ఆయన, వాక్యముతో ఉదక స్నానము చేయించి తన జీవము గల రక్తముతో కడిగి నీ అవమానమును తీసివేసి, సమస్తమును మరపు అను సముద్రములో పడవేసెను (ఎఫెసి 5:25-27) అదియే బైబిల్ చెప్పుచున్నది. నీవు లోకమనే నీ మొదటి భర్తకు వివాహము చేయబడినావు. నిన్ను ముందుగానే నిర్ణయించిన, అభిషక్తుడైన పెండ్లికుమారుడు వాక్యమనే జలముతో నిన్ను కడిగినాడు. "సంఘముచేత శుభ్రపరచుట" ? అది సరిగా అర్థమిచ్చుట అర్థమిచ్చుచున్నదా?
దానిని నీవు పంచాంగములో కనుగొన గలవు. కానీ దేవుని బైబిలులో కాదు. 'వాక్యమనే జలముతో కడుగుట" వాక్యముతో, కడుగుట. నీవు దానిని ఎన్నడు ప్రారంభములోనే - చేయలేదు అన్నట్లుగా నీవు సంపూర్ణముగా నీతిమంతునిగా తీర్చిదిద్దబడి నిలబడి యున్నావు.
ఇప్పుడు, సంఘమునకు ఇదే నా వర్తమానము. నీవు నిలబడి యున్నావు. నీవు దేవుని వాక్యముపైన మరియు దేవుని వాక్యముతో నిలబడి యున్నట్లయితే, ప్రతి పొల్లుకు ప్రతి సున్నాకు కూడా నీవు ఆమేన్ చెప్పుతావు. నీవు ఎచ్చట నిలబడి యున్నావు? నేను నీకు చెప్పుట కు ప్రయత్నించుచున్నాను. ఆ పొట్టు నుండి బయటకు రండి. ఎచ్చటైతే కుమారుని ముందు నీవు పరిపక్వము చెందగలవో అచ్చటికి, ఆ గోధుమల మధ్యలోకి రండి. రెండింటి యొక్కరాకను గురించి వింటున్నాను. నీవు సంపూర్ణముగా నీతిమంతునిగా తీర్చిదిద్దబడి, నీవు ఎన్నడు. ప్రారంభములోనే పాపము చేయని వ్యక్తిగా నిలబడియున్నావు. హల్లెలూయ కృతజ్ఞతలు చెల్లించుటను గురించి మాట్లాడుదాము. నాకు చాలా ఉల్లాసముగా ఉన్నది. నేను ఎరిగియున్న దేని కన్నను దాని కొరకే నేను ఎక్కువగా కృతజ్ఞతాబద్ధుడనైయున్నాను.నీవు పరిశుద్ధమైన, గుణశీలము గల, పాపములేని సజీవుడైన దేవుని కుమారుని యొక్కవధువుగా యున్నావు దేవుని ఆత్మ వలన జన్మించిన ప్రతి స్త్రీ, పురుషుడు యేసుక్రీస్తు రక్తము చేత కడుగుబడి దేవుని ప్రతి వాక్యమును విశ్వసిస్తూప్రారంభములో పాపము ఎన్నడు చేయలేదు అన్నట్లుగా నిలబడి యున్నారు. యేసుక్రీస్తు రక్తమును బట్టి మీరు పరిపూర్ణులు.

నేను ఉదయమున మరణించవలసియున్నట్లయితే, ఆ పాపము నిమిత్తమై నేను చనిపోజాలను ఎందుకనగా ఒక వ్యక్తి నా స్థానమును తీసుకొనెను. ఒకాయన నా స్థానమును తీసుకొనెను.

వాక్యమైయున్న యేసు నా స్థానమును తీసుకొనెను. నేను వాక్యమైయున్న ఆయన వలె మారునట్లు ఆయన పాపియైయున్న నా వలె మారెను.(2 కొరింథీ5:21)ఆమేన్. నేను వాక్యము విషయములో సత్యవంతునిగా ఉందును గాక, సంఘమునకు కాదు.

శరీరులు వాక్యముగా మారినప్పుడు, వాక్యము శరీరధారియై ప్రత్యక్షపరచబడి, రుజువు చేయబడినప్పుడు ఓ క్రీస్తు మరియు ఆయన సంఘము ఆత్మ సంబంధముగా ఇప్పుడు ఐక్య పరచబడుచున్నారు. ఈ దినమున ఏమి జరుగును అని బైబిల్ చెప్పినదో, అదియె ఇప్పుడు దినదినము జరుగుచున్నది.నేను వాటిని గమనించలేనంత వేగముగా, కార్యములన్నీయు కలిసికట్టుగా వేగముగా త్వరితముగా సంభవించుచున్నాయి.

పరిశుద్ధాత్మ పిలుస్తూ, హృదయములను పరిశోధించుచున్నప్పుడు, వాక్యము వాక్యముగా మారుచున్నప్పుడు, ఆయన తన సంఘముతో ఏకమవుచున్నప్పుడు, మనము యేసు రాకడకు సమీపముగా ఉన్నాము. నీవు పరిపూర్ణుడిగా నిలబడుచున్నావు. నీవు మొదటిగా పాపము చేయలేదు.దేవుడు దానిని ఎరిగియుండలేదు. అది “ మరపు” అను సముద్రములో పడవేయ బడినది. నీవు ఎన్నడు దానిని చేయలేదు. నేరారోపణ చేయువాడు నీ మీద నేరారోపణ చేసియున్నాడు. కాని వాస్తవముగా, ఆది యందే నీవు దేవుని కుమారునిగా, కుమార్తెగా ఉండుటకు ముందుగా నిర్ణయిం చబడినావు. నీవు కడుగబడిన వ్యక్తిగా అచ్చట నిలబడి యున్నావు. నీ పాత పరిత్యాగ గ్రంధము పార వేయబడి, రద్దు చేయబడి, దేవుని మనస్సు లో కూడా లేకుండా సంపూర్ణముగా ఉనికిలో ఉండకుండా పోయినది.

నీవు క్రీస్తు రక్తము చేత కడుగబడిన గుణశీలము గల క్రీస్తు వధువుగా యున్నావు. ప్రశస్తమైన, గుణశీలము గల, పాప రహితుడైన దేవుని కుమారుడు, కల్తీ లేని తన వాక్యమును ఉదకముతో కడిగిన మరియు తన స్వంత రక్తముతో పవిత్రపరచిన నిష్కళంకురాలైన తన
వధువుతో నిలబడి యున్నాడు. ఆ వధువు ఇప్పుడు శరీరధారిగా ప్రత్యక్ష మయినది. ఆయన తండ్రి రొమ్మున ఆనుకొనినట్లుగా, నీవును ఆ తండ్రి రొమ్మున ఆనుకొనుటకు ఆదియందే నీవు ముందుగా నిర్ణయించబడినావు. ఆయన దేవుని గుణలక్షణమైన “ప్రేమ” యై యున్నాడు.

మొదటి వివాహము రద్దయినది, నీవు వివాహమే చేసికొనలేదు. ఎందుకనగా దేవుడే స్వయముగా క్రిందికి దిగివచ్చి ఆ కార్యమును చేశాడు. దేవుడు మాత్రమే ఆ కార్యమును చేయగలడు (ఫిలిప్పీ2:5-11). దేవుని కుమారుని రూపములో నీ స్థానమును తీసుకొని వాక్యమను జలముతో నిన్ను కడిగినాడు. సంఘశాఖ కాదు. వాక్యమే నిన్ను కడిగినది .కానీ నీవు వాక్యమనే జలములో నిలబడకపోతే, నీవు ఏ విధముగా కడుగబడగలవు? హవ్వ ఎంతగా కళంకము కలిగియున్నదో అంతగా నీవు కూడా ఇంకను కళంకము కలిగియున్న వ్యక్తిగా యుందువు.

“పాపము” అనగా ఏమిటి?పాపమే అవిశ్వాసము. వాక్యమైయున్న దేవునిని నమ్మకపోవటమే పాపము (యోహాను 16:7-11)



ఆలోచించుడి, మీ వస్త్రములను రక్తము కారుచున్న వాక్యముతో శుభ్రపరచుకొని, పవిత్రమైన, కల్తీలేని వారముగా, సిద్ధపడినవారముగా నిలువబడి ఓ, హల్లెలూయ, ఆకాశముల లోనికి త్వరలోనే వెళ్ళిపోవుచున్నాము... వాక్యము రక్తముగా మారినది.వాక్యము నీ కొరకు రక్తము కార్చినది. నీవు రక్తము కారుచున్న వాక్యముతో కడుగబడినావు. (యోహాను 1: 1-2, 14) దేవుని జీవము వాక్యములో ఉన్నది.ఈ వేశ్యల అపవిత్రత నుండి నీవు కడుగబడునట్లుగా, వాక్యమనే జలముతో కడుగబడి, శుద్ధీకరించబడి, నీ మనస్సు మరియు హృదయము దేవునిపైన మరియు ఆయన వాక్యము పైన నిలుచునట్లుగా వాక్యము నీ కొరకు రక్తము కార్చినది.

హల్లెలూయ ! ఇప్పుడు గమనించుడి. నీవు ఆలాగు యుండుట మాత్రమే కాదు.. వివాహమునకు నీవు వెళ్ళబోవుచున్నావు .అయోగ్యులైన వారికి ముందుగానే నిర్ణయించబడిన అనుగ్రహింపబడిన కృప అనే వివాహపు ఉంగరమును
ధరించుకొనియున్నావు.ఆ కృపను పొందుటకు నీవు యోగ్యుడవు కావు. కానీ దేవుడే స్వయముగా ఆ కృపను అనుగ్రహించాడు.
ఆయన నిన్ను జగత్తుకు పునాది వేయబడక ముందే ఎరిగియున్నాడు. కావున అచ్చటనే నీకు ఆయన వివాహపు ఉంగరమును ధరింపచేశాడు. నీపేరును గ్రంధములో వ్రాశాడు. ఎంత కృతజ్ఞత కలిగియుండాలి. హల్లెలూయ.మన దేవుడు స్తుతింపబడును గాక;

గమనించుడి, వధువు క్షమించబడి, కడుగబడుట మాత్రమే కాదు కానీ ఆమె నీతిమంతురాలుగా తీర్చబడినది. చూడుడి, మీరు ఎప్పుడైనా “నీతిమంతునిగా తీర్చబడుట” అను పదము యొక్క అర్థమును చూచుటకు ప్రయత్నించినారా? (కీర్తనలు 32:1-2)

“నీతిమంతునిగా తీర్చబడుట” అను పదమునకు నీవు “అసలు ఎన్నడూ పాపము చేయలేదు” అని అర్థము. నీతిమంతునిగా తీర్చబడినాము.(రోమా 5:9-10)మన పాపములు దేవుని యొక్క “మరపు” అను సముద్రములో పడవేయబడునంత వరకు యేసుక్రీస్తు రక్తము పాపము నుండి కడుగును (కొలస్సీ 1:14). ఆయన మాత్రమే ఆలాగు చేయగలడు.

మనము ఆలాగు చేయలేము. మనము క్షమించగలము కాని మరచిపోలేము. నేను నిన్ను క్షమించగలను కాని మరచిపోలేను. నేను నిన్ను క్షమించగలను కాని నీవు చెడు కార్యములు చేశావని నాకు ఎల్లప్పుడు జ్ఞాపకముంటుంది. అప్పుడు నీవు నీతిమంతునిగా తీర్చబడ లేదు. నీవు క్షమించబడినావు. కానీ దేవుని దృష్టిలో వధువు నీతిమంతురాలిగా తీర్చబడినది. ఆమె
ఎన్నడు ఏ పాపము చేయలేదు. గుణశీలము గల దేవుని కుమారునికి ఆమె వివాహము చేయబడినదై అచ్చట నిలబడియున్నది. ఆమె ఎన్నడు పాపము చేయలేదు ఎందుకు ? ఆమె ముందుగా నిర్ణయించబడినది. ఆమె ఇందులో చిక్కుకొన్నది. ఎప్పుడైతే ఆమె సత్యమును ఆలకించి బయటికి వచ్చినదో రక్తము ఆమెను పవిత్రపరచినది. అచ్చట ఆమె గుణశీలము గల వ్యక్తిగా నిలబడియున్నది. చూడండి? ఆమె పైన ఏ పాపము ఆరోపింపబడదు (రోమా 4:6-8) (2 కొరింథీ 5:8-19).